12

# సిలువకు చెప్పబడిన మాటలు

## మత్తయి 27; మార్కు 15; లూకా 23; యోహాను 19

*"వీడు ఇతరులను రక్షించెను, తన్ను తాను రక్షించుకొనలేడు; ఇశ్రాయేలు రాజుగదా; యిప్పుడు సిలువమీదనుండి దిగినయెడల వాని నమ్ముదుము" (మత్తయి 27:42).*

సిలువ మీదనుండి యేసు చెప్పిన దానిని ఎవరు మరచిపోగలరు, మరియు ప్రజలు సిలువను గూర్చి చెప్పిన దానిని ఎవరు అభినందించగలరు? మనలను మనము వినినప్పుడు, మనము వినినదానివలన విభ్రాంతి, నిరుత్సాహము మరియు చిరాకుపరచబడుదుము.

యేసు సిలువపై ఉన్నప్పుడు ఆయనకు ఏమి చెప్పారు?

*సవాలు.* "నీవు దేవుని కుమారుడవైతే, సిలువమీదనుండి దిగుమని" ప్రజలు చెప్పారు (మత్తయి 27:39, 40). "... సిలువమీదనుండి దిగిరమ్ము అప్పుడు మేము చూచి మరియు నమ్ముదుము!" అని యేసుని హింసించువారు చెప్పారు (మార్కు 15:32). వారు చేసిన, దాని నంతటిలో విశ్వాసము ఏ మాత్రము లేదు. యేసు సిలువ మీదనుండి దిగివచ్చి యుండిన యెడల, మరలా వారు ఆయనను తిరిగి దాని మీద ఉంచి ఉండేవారు! ఆర్థించు ప్రజలు నమ్మలేరు మరియు నమ్మరు కూడ. లోబడని పాపులు విశ్వసించలేరు. యేసు యొక్క శక్తి చేత లాజరు పునరుత్థానుడైన దానిని ఎవరు తిరస్కరించలేరు (యోహాను 11). ఎలాగైననేమి, ఈ పునరుత్థానము క్రీస్తు మరణమును తలకిందులు చేయునది. మనము నమ్మకూడదనుకొంటే, ఆశ్చర్యకార్యములు కూడా మనకు సహాయపడలేవు!

*అర్థంకానిది.* క్రీస్తుతో కూడ సిలువవేయబడుచున్న ఒక మనుష్యుడు యిలా అన్నాడు, "నీవు క్రీస్తువు కాదా?" "నిన్ను నీవు రక్షించుకొనుము, మమ్మును కూడ రక్షించు!" (లూకా 23:39). "ఒక చమత్కారం చేసి మమ్ములను ఆశ్చర్యపరచు" అని చెప్పుచున్నాడు. యేసు ఇంద్రజాలకుడు కాదు. అందులో దేవునిలాంటి ఆసక్తి కలిగించే వారెవరు లేరను జ్ఞానమక్కడ ఉన్నది. మనుష్యులు ఉద్రేకమును కోరుచున్నారు. సిలువ యొద్ద ఉన్నవారు గమనించడం, వినడం మరియు నేర్చుకోవడం మాత్రం కాదు. ఏదో జరిగించుటకు ప్రయత్నించారు. వారు చెప్పినదంతా మరియు చేసినది ఓడి పోయింది. నేడు ఉద్రేకమును వృద్ధిచేస్తున్నారు వారికి "పరిశుద్ధమైన ఒంటి–బొప్పి" కావాలి.

వారు వారి కన్నుల ద్వారా విందురు మరియు వారి భావాల చేత ఆలోచింతురు. పశ్చాత్తాపం చెందని దొంగ చాలా నేరాలను చేసియున్నాడు, ధూషణ కూడా (లూకా 23:39). ఆతను ప్రభువును పిలచుచూ మరియు హేళనచేయుచు రక్షించమని కోరాడు. చనిపోవుచున్న ఒక మనుష్యుడు ధైర్యంతో ఎలాగు ఎదిరించగలడు?

మనుష్యుడే తనకు తానే చెడ్డ శత్రువు. యేసు తనను తాను రక్షించు కొనియుంటే ఏమైయుండును? మనుష్యుడు పథనమైయుండేవాడు. యేసు సిలువ మీద ఉండి మరియు మనలను రక్షించు నిమిత్తం తనకుతానుగా మనకొరకు సమర్పించుకొన్నాడు.

*మార్పు.* ఒక దొంగ పశ్చాత్తాపం పొందనివాడు, మరొకడు "నన్ను జ్ఞాపకము చేసికొనుమని" అని చెప్పాడు (లూకా 23:42). సిలువ మనుష్యులను మంచిగా లేదా చెడ్డగానైనా చేయును. ఒక దొంగయొక్క స్వార్ధ జీవితము స్వార్ధ మరణముతో ముగించబడింది. మరొక దొంగ మారుమనస్సు పొందాడు. పరిస్థితుల ద్వారా అతను ఒత్తిడి చేయబడ్డాడు మరియు దయను కోరుతూ, యేసు మీద దృష్టియుంచాడు. ఏమి జరుగుతున్నదో దానిని గూర్చి కొంత అవగాహన కలిగిన భూమి మీద ఉన్న ఒక మనుష్యుడు ఈ దొంగ. అతను దుర్మార్గ జీవితమును జీవించాడని అతను అర్థము చేసుకొన్నాడు, మరియు మార్పు అవసరమని అతను చూసాడు. సువార్త సందేశము "మంచివార్త" కాక మునుపు "చెడ్డవార్తగా" ఉన్నది.

ప్రేక్షకులు. "ఊరకుండుడి ఏలీయా అతని రక్షింపవచ్చునేమో చూతమని" యితరులు చెప్పారు (మత్తయి 27:47-49; చూడు మార్కు 15:36). వారు చాలా అపాయమైనవారు. యేసు బిగ్గరగా దేవునికి విన్నవించుకొన్న తర్వాత, ప్రక్కన నిలబడి యున్నవారు ఏమి చేయాలో అది చేసారు - సమస్తాన్ని తారుమారు చేసారు! యేసు యొక్క హృదయంనుండి లోతైన బిగ్గర కేకను విని, మూడ నమ్మకస్తులైన మనుష్యులు దేవునితో ఏలీయాను కలవరపెట్టారు. ప్రక్కన నిలబడినవారు (వేడుక చూచువారు) అన్నిటిని చూస్తున్నారు మరియు ఏమియు పరిశీలించలేదు. జరిగిన మొత్తమును వారు చూసారు మరియు కొంచమే అర్థము చేసుకొన్నారు. ప్రక్కన నిలిచినవారందరు యేసుకు చేదు ద్రాక్షారసము ఇవ్వడమే! ఎలాంటి వెటకారం!

జూదగాళ్ళు. యేసు యొక్క వస్త్రమును గూర్చి సైనికులు, "దానిని చింపవద్దు, కాని దానికొరకు చీట్లు వేద్దాం" అని చెప్పారు (యోహాను 19:24). ఆయన వస్త్రముల కొరకు మనుష్యులు జూదము వేయుచుండగా యేసు మన పాపముల కొరకు చనిపోవుచున్నాడు. ఒక కఠిన హృదయంగల మనుష్యుడు మాత్రమే సిలువ యొద్ద జూదం ఆడగలడు.

మనమందరము మన జీవితాలను ఏదైన ఒకదాని కొరకు అమ్మివేస్తున్నాము. ఒక మనుష్యుడు లోకమంతటిని సంపాదించగలడు మరియు తన ఆత్మను కోల్పోవును (మత్తయి 16:24-26). వారిని రక్షించుటకు దేవుని కుమారుడు చనిపోవుచుండగా ఆ మనుష్యులు చీట్లు వేసుకొనుచున్నారు! ఒక మనిషి జీవితము కంటే ఒక బందిపోటు యొక్క సామర్థ్యములో మనుష్యులు ఎక్కువ ఆసక్తి కలిగియున్నారు.

ప్రజలకంటే వస్తువులు చాలా ముఖ్యమైయున్నాయి. మనం విభిన్నంగా ఉన్నామా? మనం ఉన్నతులమా? ప్రతిదాని వెల మనకు తెలుసు కాని దాని విలువను మాత్రము ఎరుగము. యేసు తిరిగి పరలోకమునకు వెళ్ళాడు; దొంగ త్వరలోనే అదృశ్యమయ్యాడు. ఆత్మీయ విలువలు నిలచియున్నవి; తాత్కాలికమైనవి గడిచిపోవునవి.

*ముగింపు సమయం.* ఒక శతాధిపతి, జరిగినదానినంతా గమనించి, “నిజముగా ఈ మనుష్యుడు దేవుని కుమారుడు” అని చెప్పాడు (మార్కు 15:39). ఈ యుద్ధ నైపుణ్యము కలిగిన సైనికునికి ఇది మరొక పని దినము మాత్రమే, కాని తన ఉద్యోగమును గౌరవంగా తీసుకొని మరియు చక్కగా దానిని జరిగించాడు. అతను ప్రతి పనిని గమనించాడు; ప్రతిమాటను అతను విన్నాడు. యేసు ప్రత్యేకమైనవాడు; ఈ సిలువ ప్రత్యేకమైనది. అనుకొనని రీతిలోఈ యథార్థమైన మనిషి తనను తాను అమరుడుగా మార్చుకొన్నాడు.ప్రపంచము, జనసమూహములు మరియు శత్రువులు దేనిని కోల్పోయారో ఈ మనుష్యుడు చూచాడు! ఒకడు చిత్తశుద్ధితో చేయగల తీర్మానాలనే ఆయన చేసాడు. యేసు దేవుని కుమారుడైనా అయివుండాలి లేదా లేకుండనైనా ఉండాలి? శతాధిపతి అతని నిర్ణయము తీసుకొన్నాడు; మనము మన నిర్ణయం తీసుకోవాలి!

మనమందరం మనలను సిలువ యొద్ద కనుగొంటున్నాం. వివిధ రకములైనవారితో కలసిన గుంపును అక్కడ చూద్దాం: శత్రువులు, ఆసక్తిగలవారు, అమాయకులు, ప్రేక్షకులు, పరిశుద్ధ శిష్యులు, మరియు యేసుకు ప్రియమైనవారు! దేవుని చిత్తములో పూర్తిగా జీవిస్తున్నది యేసు ఒక్కడు మాత్రమే.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*